పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పోస్టల్ పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆల్ ఇండియా పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ ఆధ్వర్యంలో గుంటూరు నగరం పాలెం పోస్టాఫీస్ వద్ద మంగళవారం పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ఉమామహేశ్వరరావు, నిమ్మగడ్డ నాగేశ్వరరావు నాయకత్వంలో పెన్షనర్లు ధర్నాలో పాల్గొని తమ 15 డిమాండ్లకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శినిమ్మగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ పోస్టల్ పెన్షనర్ల సమస్యలపై అన్ని శాఖల అసోసియేషన్‌లు సమిష్టిత త్వతో పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యక్షులు ఉమామహేశ్వ రరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం సమంజసం కాదన్నారు. ఐక్యతే అపరిష్కృత సమస్యల పరిష్కారానికి మార్గమన్నారు. ధర్నాలో పోస్టల్ గుంటూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.మోహనరావు, బి.రామారావు, తెనాలికార్యదర్శి ఎల్.ప్రసాద రావు, రాష్ట్రకోశాధికారి సీహెచ్ హనుమంతరావు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయండి

- సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి చేసిన కోట మాల్యాద్రి, వడ్డె బాలయ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జీజీహెచ్‌లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్టును ఇంటర్ మీడియట్ అర్హతతో భర్తీ చేయాలని ఏఐటీ యూసీ జిల్లా గౌరవాధ్య క్షులు కోట మాల్యాద్రి, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య కోరారు. ఈ మేరకు జీజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు డిగ్రీ అర్హతతో నోటిఫికేషన్ ఇచ్చారని, కానీ ఇదే పోస్టును గతంలో ఇంటర్ అర్హతతో భర్తీ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా ఇంటర్ అర్హతతోనే ఆ పోస్టును భర్తీ చేయాలని సూపరింటెండెంట్‌ను ఆయన కోరారు. సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి రావుల అంజిబాబు, బ్రాంచి ఉపాధ్యక్షులు నాగరాజు, బ్రాంచి సహాయ కార్యదర్శి అబ్రహాం, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును వ్యతిరేకించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును అన్ని సెక్యూలర్ పార్టీలు వ్యతిరేకించాలని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు షేక్ సుభాని కోరారు. మంగళవారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సవరణల వల్ల వక్ఫ్ బోర్డు తన అస్తిత్వాన్ని కోల్పోవడమే కాకుండా ఆస్తులను భారీగా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీని వల్ల వక్ఫ్ సంస్థలకు ఎంతో నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముస్లిం ఆస్తులను కాపాడేందుకు 1954 వక్ఫ్ చట్టం తీసుకొచ్చారన్నారు. తెలుగుదేశం, జనసేన, వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఈ బిల్లుకు మద్దతు నిరాకరించాలని కోరారు. సమావేశంలో మైనార్టీ నేతలు షేక్ రషీద్ సాహెబ్, షేక్ జానీ షైదా పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి పుట్టినరోజు సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని 'నిర్మల హృదయ్'లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆ ఆశ్రమంలో ఉన్న వృద్ధుల ఆరోగ్య స్థితిగతులను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఆధరణ లేని వృద్ధులను టీడీపీ ప్రభుత్వం ఆదుకొనుటలో ఎప్పుడూ ముందుంటుందని సుఖవాసి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పండ్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పెద్ది విక్రమ్, ఉప్పుతల్ల సాంబశివరావు, మాజీ మిర్చి యార్డ్ డైరెక్టర్, అర్బన్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చింతకాయల రామారావు, జిల్లా వడ్డెర సాధికారిక కమిటీ అధ్యక్షులు బత్తుల జాన్ సైదా, తెలుగు మహిళ నాయకురాలు ములకా సత్యవాణి, డాక్టర్ కల్పన, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004. ✆ 0863-2223311 e-mail ID : vcil@cranegroup.in, Web: www.cranegroup.in

Dear Shareholder(s),
Subject: Transfer of Dividend and respective equity shares of the company in case of Unclaimed Dividend in previous 7 (seven) consecutive years to Investor Education and Protection Fund (IEPF).
As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) /modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at https://viratcraneindustries.com/
Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend against which the Final Dividend for the Financial Year 2016-17 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said Final dividend and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend in the F.Y2016-17 i.e., by **Tuesday, 5th November, 2024** to IEPF.
Our records indicate that Dividend against Equity Shares held in your name has remained Unpaid/ Unclaimed. You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by **Saturday, 2nd November, 2024.** You are requested to note that if the Dividend amounts are not claimed by **Tuesday, 5th November, 2024**, or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process as provided in the said Rules, which is provided in the said Rules, which is as under:-
(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s) will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will automatically stand cancelled and be deemed non –negotiable.
(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.
However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim. We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder.
The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at **www.iepf.gov.in**. Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF.
Kindly contact the company/our registrar and share transfer agent if you have any queries at the following address/es's:
Company Secretary,
Virat Crane Industries LTD.
D.No:25-18-54, Opp: CBNP Works,
Main Road, Sampath Nagar,
Guntur-522004. Tel No: 0863-2223311.
Date : 06-08-2024, Place : Guntur

Bigshare Services Private LTD,
306, 3rd Floor, Amruthaville,
Opp:Yasodha Hospital,Somajiguda,
Hyderabad-500082
For Virat Crane Industries Limited
CS Adi Venkata Rama.R
(Company Secretary & Compliance Officer)

'9న క్విట్ కార్పొరేట్' జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కేంద్ర కార్మిక, రైతు సంఘాలు ఈ నెల 9న క్విట్ కార్పొరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. గుంటూరు బ్రాడీపేట లోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు ఆకిటి అరుణ్‌కుమార్, సీఐటీయూ నగర (తూర్పు) కమిటీ ప్రధాన కార్యదర్శి కట్లగుంట శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు మేలు చేసే విధంగాను, పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపేదిగా ఉందని విమర్శించారు. కార్పొరేట్లకు ఆదాయపు పన్నులు తగ్గించి పేద మధ్యతరగతిపై పన్నుల భారం మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని పోరాడుతున్న రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని, రైతులను కాన్వాయ్‌తో గుద్దించి ప్రాణాలు తీసిన కేంద్ర మంత్రి కుమారుడుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం రైతులపై బీజేపీకి ఉన్న కపట ప్రేమను తెలియచేస్తుంద న్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుంటుందని, న్యాయ చట్టాల పేరుతో రవాణా రంగ కార్మికులు, ప్రజలపై కఠినమైన శిక్షలు విధించేందుకు పూనుకుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు, రైతులు ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించాలన్సి అవసరం ఉందని, 9న అన్ని మండల కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంత రావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారా యణ, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, నాయకులు విఠల్ రెడ్డి, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జంగాల చైతన్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాగులూరి కిరణ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రగతి నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో గత ప్రభు త్వం విఫలమైందని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. స్థానిక ప్రగతి నగర్ 6, 7 వార్డుల సీపీఐ శాఖ సమావేశం సీనియర్ నాయకులు నూతల పాటి చిన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ నగరంలోని ఇల్లు లేని నిరుపేదల కోసం సీపీఐ ఆధ్వర్యంలో అనేక భూ పోరా టాలు నిర్వహించి పేద ప్రజలకి నివేశన స్థలాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో అధికారంలో ఉన్న గత వైసీపీ ప్రభుత్వం ప్రగతి నగర్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినప్పటికీ ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు. నేడు అధికారం లోకి వచ్చిన తెలుగు దేశం నాయకత్వం లోని కూటమి ప్రభుత్వ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రగతి నగర్ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తా మని ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని ఆయన కోరారు. కార్య క్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, 6వ బ్లాక్ సీపీఐ కార్యదర్శి యేసు, 5వ బ్లాక్ కార్యదర్శి అప్పమ్మ, నాయకులు ఎలీషా, పాల్గొన్నారు.

నీటి హక్కులను కాపాడండి

- జేసీకి రైతు సంఘం నాయకుల వినతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా, గోదావరి నది జలాల పున:పంపిణీ ద్వారా రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజను రైతు సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేసి, విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకువెళ్ళాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, సహాయ కార్యదర్శి కంజుల విఠల్ రెడ్డిలు మాట్లాడుతూ ఆగస్టు రెండవ వారంలోపు రాష్ట్ర ప్రభుత్వం తమ వాదనలతో కూడిన నివేదికను ఇవ్వాలని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కోరిందని, ఇప్పటికే రెండు, మూడు పర్యాయాలు గత ప్రభుత్వ హయాంలో ట్రిబ్యునల్ ఈ మేరకు ఆదేశించినా పట్టించుకోలేదన్నారు. నేటి ప్రభుత్వం కృష్ణా, గోదావరి నదుల నుంచి తమకు కేటాయించిన/ కేటాయించవలసిన నీటిని సమగ్రంగా విశ్లేషించి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలన్నారు. జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ వారు వివిధ రాష్ట్రాల మధ్య కష్ణానది జలాలను పంపిణీ చేసే విషయంలో పలు అంశాలను పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. రైతాంగం పక్షాన కూడా పలు అంశాలను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఉంచాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ప్రాజెక్టుల(పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం-ఫేజ్-2 తదితర) వలన దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు జరిగే అనర్థాలను ట్రిబ్యునల్‌కు నివేదించాలన్నారు. నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పత్తిని వ్యవసాయ, సాగునీటి అవరాలను బట్టి అనుసంధానించాలని, ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ వరకు విద్యుత్ ఉత్పత్తి నిలుపుదల చేయాలని అన్నారు. ఆయా అంశాలపై చర్చించేందుకు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, సాగునీటి రంగ నిపుణులతో సమావేశం నిర్వహించడానికి సీఎం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

దర్గాలో ప్రార్థనలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రతి నిత్యం ప్రజలతో మమేకమ వుతూ వారి సమస్యలు పరిష్కారానికి శ్రమిస్తున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నారని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సుభాని అన్నారు. ఎమ్మెల్యే మాధవి జన్మదినం సందర్భంగా ఆమె నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ మంగళవారం ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు సుభాని, అభయ ఫౌండేషన్ చైర్మన్ బండి శివ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మస్తాన్ వలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 44, 45 డివిజన్ నాయకులు యర్రాకుల శ్రీనివాస్, అట్ల దినేష్ రెడ్డి, షేక్ మస్తాన్ వలి, పరశురాం రెడ్డి, అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గళ్లా మాధవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి. పలుచోట్ల పార్టీ శ్రేణులు అన్న దానం, మొక్కలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసీ శ్రీనివాసరావు, పెద్ది విక్రమ్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజక వర్గ టీడీపీ కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అభయ్ ఫౌండేషన్ అధ్యక్షులు బండి శివ ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్ లోని కేఎస్ఆర్ హాస్పిటల్ ప్రక్కన ఉన్న మైదానంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో ముఖ్యఅతిథిగా దామచర్ల శ్రీనివాసరావు, బండి శివలు పలువురు దివ్యాంగు నడుమ కేక్ కట్ చేసి మొక్కలు పంపిణీ చేశారు. తదుపరి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లింసేన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సుభాని, వడ్లమూడి వెంకటేశ్వరరావు, జానకిరామ్, పేరయ్య, డి.సాంబశివ రావు, ఎర్రాకుల శ్రీనివాసరావు, పవన్ దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో శ్రీనివాసరావు పేటలోని ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు ప్యాడ్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కోవెలమూడి రవీంద్ర కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యక్రమాన్నినిర్వహించారు.

విజయభేరి మోగించిన వీయస్ఆర్ కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-తెనాలి : విశాఖ జిల్లా గాజు వాకలో ఈ నెల 4వ తేదీ అమరపిని షోట కాన్ కరాటే వారు నిర్వహించిన 3వ జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో కఠెవరం గ్రామానికి చెందిన నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడ మికి చెందిన విద్యార్థిని కె.లాలిత్య కిటా ఈవెంట్‌లో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్టు అకాడమి కోచ్ కిరణ్‌రెడ్డి తెలిపారు. లాలిత్యను వియస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రవీంద్రనాథ్, యన్‌సిసి మాస్టార్ వెంకట్, అశోక్ మరియు అధ్యాపకులు ఆమెను అభినందించి మరెన్నో విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

పెండింగ్ బకాయిలు చెల్లించండి

- జేసీకి వ్యవసాయ కార్మిక సంఘం నేతల వినతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉపాధి హామీలో కూలీలు పనిచేసిన తొమ్మిది వారాల పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కోరారు. బీకేఎంయూ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళ వారం జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజను కలిసిన సంఘ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా సిబ్బందిపై అధికార పార్టీ రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు. 100 రోజులు పని పూర్తి అయిన ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కుటుంబాలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి ఉపాధి పనులు కల్పిం చాలని, దినసరి వేతనం రూ.600లకు పెంచాలని, 200 పనిదినాలు కల్పించాలని, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.95 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి వాటిని తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తన్నీరు ప్రభుదాసు, ఉపాధ్యక్షుడు గుర్రంకొండ సత్యా నందం, రెంటాల కుమారి, మేరిగా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నింగి కెగిసిన ప్రజా యుద్ధనౌక గద్దర్

విశాలాంధ్ర-పొన్నూరు: నింగి కెగసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గద్దర్ అనేక పాటలను ఆయనే స్వయంగా రాసి బాణీలు కట్టి ఆడి ప్రజలను చైతన్య పరిచారన్నారు. గద్దర్ తన జీవితమంతా పేద ప్రజల విముక్తి కోసం "దున్నేవారికి భూమి" అనే నినాదంతో తన జీవిత కాలమ ంతా పనిచేసిన విప్లవకారుడు అని అన్నారు. ఆయన స్ఫూర్తితో తెలుగు రాష్ట్రా లలో వేలమంది తయారయ్యారని అన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి గాయకులు గంటా రాజేంద్ర, దేవరకొండ శ్రీనివాస్, నరసింహారావు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏఎన్‌యూ విద్యార్థులు

విశాలాంధ్ర-మంగళగిరి : న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఈ నెల 15న జరిగే భారత స్వాతంత్ర దినో త్సవ వేడుకలకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం (ఏఎన్‌యూ) జాతీయ సేవా పథకం నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.దివ్య తేజో మూర్తి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 20 మంది విద్యార్థులు పాల్గొంటుండగా ఏఎన్ యూకి చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండటం గమనార్హమని అన్నారు. వర్సిటీ పరిధిలోని నిర్మల ఫార్మసీ అను బంధ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం నుంచి బీఫార్మసీ చదువుతున్న బుర్ర దివ్యశ్రీ, ఫార్మా డీ చదువుతున్న ఎస్.రేవంత్ సాయి ఎంపికయ్యారని తెలిపారు. ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు ఇరువురు విద్యార్థులను అభినందించారు. ఈ అభినందన వేడుకలో ఇన్‌చార్జ్ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, ఇన్‌చార్జ్ ఓఎస్డీ ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, నిర్మల ఫార్మసీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ రేఖా నరేష్ బాబు, నరసింహ నాయక్, జాతీయ సేవా పథకం సిబ్బంది జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవయవదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడ (కస్టమ్స్), గుంటూరు, తిరుపతి సెంట్రల్ జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి పేర్కొన్నారు. అంగ్దన్ జన్ జాగృక్త అభియాన్-భారతీయ అవయవాల విరాళాల దినోత్సవం-2024 సందర్భంగా మంగళవారం గుంటూరు కన్నవారితోటలోని జీఎస్టీ భవన్‌లో అవయవ దానంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో జీఎస్టీ చీఫ్ కమీషనర్ సంజయ్ రాది ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభ ఉపన్యాసం చేశారు. కమీషనర్ సాధు నరసింహారెడ్డి శరీర, అవయవ దానం విశిష్టత, ఆవశ్యకతను విపులంగా వివరించారు. అవయవాల దానం వల్ల మనిషికి పునర్జన్మ లభించినట్లేనన్నారు. ఎస్‌పీసీఈటీ చైర్‌పర్సన్ డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మి శరీరంలోని అన్ని అవయాల ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం తమ అవయవాలను దానం చేస్తామని విజయవాడ, గుంటూరు, తిరుపతి కస్టమ్స్, జీఎస్టీ కమీషనరేట్లకు చెందిన సుమారు 200 మంది ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్లు బి.లక్ష్మీనారాయణ, ఉపేంద్ర అసిస్టెంట్ కమీషనర్లు రవికుమార్, నాగరాజు, సూపరింటెండెంట్‌లు గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్, మూర్తి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

విశాలాంధ్ర-తాడికొండ : చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన సంఘటన. తాడికొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమరావతి మండలం మండేపూడి గ్రామానికి చెందిన షేక్ అక్బర్ పీరాకు విజయవాడకు చెందిన జుబేదా(35)కు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. జుబేదా తల్లికి అనారోగ్యంగా ఉండటంతో తల్లిని చూసేందుకు ఈ నెల 4న విజయవాడ వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. బైక్‌పై వస్తుండగా తాడికొండ... కంతేరు గ్రామాల మధ్య బైక్‌పై నుంచి జుబేదా జారిపడింది. తలకు బలమైన గాయాలు కావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం జుబేదా మృతి చెందింది. మృతురాలు జుబేదా సోదరుడు షేక్ నాగుల్ మీరా స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఉపాధ్యాయుల సర్దుబాటు నిలిపేయండి

- ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్ బాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే ఉపాధ్యాయుల సర్దుబాటు వ్యవహా రాన్ని ప్రత్యక్షంగా కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (సీఎస్ఈ) ద్వారా జరపడాన్ని నిలిపివేయాలని ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్‌బాబు డిమాండ్ చేశారు. గుంటూరు ఎస్టీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పెదబాబు ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయుల సర్దుబా టును స్థానిక అవసరాలకు అనుగుణంగా, మండల స్థాయిలో ఎంఈ ఓలు, జిల్లా స్థాయిలో డీఈఓలు చేసేవారని, కానీ దానికి భిన్నంగా రాష్ట్ర స్థాయిలో సీఎస్ఈ వారే సర్దుబాటు చేయడం వలన ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడతారన్నారు. తద్వారా పాఠశాలల పనితీరు కుంటుపడుతుందని చెప్పారు. దీనిని ఎస్టీయూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పెద బాబు మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు, ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న జీఓ 117ను తక్షణమే రద్దు చేయాలని, ఆ తరువాత మాత్రమే సర్దుబాటు చేయాలని, అది కూడా మండల స్థాయిలో జరగాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బా రెడ్డి మాట్లాడుతూ గత జనవరి 2024 నుంచి ఇప్పటివరకు సుమారుగా 7 వేల మంది ఉపాధ్యాయులు రిటైర్ అయ్యారని, కావున తక్షణమే ఉపాధ్యాయుల నెల వారి ప్రమోషన్‌లు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ షేక్ బాజీ, తుళ్లూరు మండల అధ్యక్షుడు పి.దిబ్బయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వై.శ్యాంబాబు, మేడికొండూరు మండల అధ్యక్షుడు జి.జోజప్ప, సీనియర్ నాయకులు ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రణాళిక ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరుకలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ వంద రోజుల కార్యక్రమంకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో అమలు చేసే పథకాలు, కార్యక్రమాలపై కార్య చరణ ప్రణాళికను బుధవారం నాటికి అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్‌నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖలకు సంబంధించి చర్చించిన అంశాలపై అందించిన సూచనల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రైమరీ సెక్టార్, నాచురల్ రీసోర్స్‌కు సంబంధించిన శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లా విజన్ ప్లాన్‌కు సంబంధించి శాఖల వారీగా ఇన్నోవేషన్ కార్యక్రమాలపై అధికారులు ప్రతిపాదనలు అందించాలన్నారు. జిల్లాలోని భూములన్నింటిని సాగులోకి తీసుకువచ్చేందుకు పంటలు సాగు చేయకుండా ఉన్న వ్యవసాయ భూములపై వ్యవసాయశాఖ సహాయకుల ద్వారా వివరాలు సేకరించాలన్నారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ ఇటీవల ఫ్రీ హోల్డ్ చేసిన డాటెడ్, అసైన్డ్ భూముల రికార్డులను జిల్లాలోని ఒక మండలంలో రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి నివేదిక అందించాలన్నారు. విద్యా శాఖ, హెల్త్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారులతో మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, మొదటి తరగతిలో చేరిన విద్యార్థుల డేటాను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు. బడి బయట పిల్లలను, బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించటంపై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మున్సిపల్, పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్, హౌసింగ్, డీఆర్డీఏ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో హౌసింగ్ పెండింగ్ పనులపై ప్రతిపాదనలు అందించాలన్నారు. జిల్లాలో క్రీడా పర్యాటకంకు సంబంధించిన ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాలన్నారు. సమా వేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పానీపూరివాలాకు రాష్ట్రపతిచే గౌరవం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి బాలాజీరావు పేటలో పానీపూరి బండి నిర్వహిస్తున్న మెగావత్ చిరంజీవికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ఆహ్వానం అందింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ఆహ్వానం రావడంతో పానీపూరి వాలా చిరంజీవి ఉబ్బితబ్బిబ్బు అవుతున్నాడు. 2021వ సంవత్సరంలో మెప్మా నుండి ఆర్థిక సాయం అందుకుని క్రమం తప్పకుండా నగదు తిరిగి చెల్లిస్తుండటంతో తనకు రాష్ట్రపతి నుండి ఆహ్వానం అందినట్లు చెబుతున్నాడు పానీపూరి నిర్వాహకుడు చిరంజీవి. దీనితో చిరంజీవి కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకుంటున్నారు. తెనాలి ఖ్యాతిని పెంచినందుకు పలువురు ప్రముఖులు చిరంజీవిని అభినందించారు.

తల్లిపాలు శారీరక ఎదుగుదలకు దోహదం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పుట్టిన బిడ్డకు తల్లి గంటలోపు పాలు ఇవ్వడం అన్నది శ్రేయస్కరమని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్)మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ షమ సుల్తాన అన్నారు. తల్లిపాల వారోత్స వాలలో భాగంగా జనని ప్రాజెక్టు సౌజన్యంతో ఎంహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ షమ సుల్తాన సౌజన్యంతో గుంటూరులోని ఎంహెచ్‌పీఎస్ కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి సుమారు 50 మంది తల్లులు హాజరయ్యారు. హాజరైన తల్లులందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం డాక్టర్ షమ సుల్తాన బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం, మొదటి 6 నెలలు వయసు వరకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వడం, తల్లిపాలు 2 సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇవ్వడం వంటి విధానాలు పట్ల తల్లులకు అవగాహన కల్పించారు. ఇందు నిమిత్తం అన్ని జిల్లాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారో రోజులు పాటు తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన పెంపొందించడం, వారితో అవగాహన సమావేశం నిర్వహించడం, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న విధానాన్ని వారికి తెలియజేశారు. తల్లిపాలు చాలా శ్రేష్టమైనవని, బిడ్డకు జీర్ణమయ్యే పోషకాలన్ని తల్లిపాలలో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉండటమే కాకుండా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు తల్లిపాలు సహాయపడతాయని, పిల్లల్లో వచ్చే అన్ని రకాల రక్త సంబంధమైన క్యాన్సర్లను తల్లిపాలు నివారిస్తాయని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ ఉపాధ్యక్షురాలు ఫాతిమా, డాక్టర్ హరి ప్రియాంక, డాక్టర్ సారిక, హోప్‌విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, హాస్పిటల్ సిబ్బంది, జనని ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఆలిండియా ఆదివాసీ సంఘీభావ సదస్సు కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ : లాయర్ల అసోసియేషన్ సెంటర్లో 9, 10 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే ఆల్ ఇండియా ఆదివాసీ సంఘీభావ సదస్సుకు సంబంధించి కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. పీడీయం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, మాట్లా డుతూ దేశ వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపద కొల్లగొట్టడం కోసం కార్పొరేట్ శక్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు చేసుకొని దౌర్జన్యపూరితంగా అడవి ప్రాంతాల నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి అక్కడ ఉన్న సంపదను, దోచుకోవాలని ప్రయత్నిస్తుంటే, దీనికి వ్యతిరేకంగా ఆదివాసులు పెద్ద ఎత్తున పోరాడుతున్నారు. జనవరి నుండి నేటి వరకు 200 మందికి పైగా ఆదివాసులను, విప్లవకార్లను కాల్చి చంపారని, వేలాది మంది ఆదివాసులపై ఉపా లాంటి నిర్బంధ చట్టాలు బనాయించి నిర్బంధించారని, ఆదివాసులపై దాడులు కొనసాగుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా ఆదివా సులు తెగించి పోరాడుతున్నారని, పోరాడే శక్తులకి సంఘీ భావంగా ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు వామపక్ష పార్టీలు, పౌరహక్కుల సంఘాలు ఐక్యమై ఆది వాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఏర్పడి హైదరాబాదులో సదస్సు నిర్వహిస్తు న్నామని ఈ సదస్సును జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి డి రాజా, ప్రొఫెసర్స్ డి నరసింహారెడ్డి, హరగోపాల్, మాడభూషి శ్రీధర్, రిటైర్డ్ జడ్జి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొంటారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పీడీయం రాష్ట్రనాయకులు వై. వెంకటేశ్వర రావు, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సమావేశం విజయవంతంపై కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఈపూరు: సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం లోని ప్రకాష్ నగర్ నందు ఉన్న షాదీ ఖానాలో సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఈపూరు మండలం నుండి సీపీఐ నాయ కులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున సీపీఐ మండల నాయకులు ఊట్ల రామారావు, సూరే అప్పారావులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. రామారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తుల పరం చేసింద న్నారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: దండకారణ్యం, మధ్య భారతంలో జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ దాడులను ఖండించాలని, ఆదివాసి ఉద్యమాలకు సంఘీ భావంగా హైదరాబాదులో ఆగస్ట్ 9, 10 తేదీల్లో జరిగే అఖిలభారత సదస్సును జయప్రదం కోరుతూ కరపత్ర ఆవిష్కరణ మంగళవారం స్థానిక లెనిన్ నగర్ స్తూపం సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్య ంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిడిఎమ్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు నల్లపాటి రామా రావు, ఎంసీపీ ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి జై.కృష్ణా నాయక్, బీసీ నాయకులు బి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: మారిన కాలం, అలవాట్ల నేపథ్యంలో మాన సిక, శారీరక ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నరసరావుపేట ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ మంత్రు నాయక్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన జాతీయ మానసిక ఆరోగ్య అవాహనా దినోత్సవంలో పాల్గొన్నారు. సాంకేతికత, పట్టణీకరణ కారణంగా మన జీవన విధానంలో కూడా అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, తద్వారా మానసిక సమస్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. మన జీవన విధానాన్ని మెరుగ్గా ఉంచుకోవడం ద్వారా మాత్రమే మానసికంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా జీవన విధానాన్ని మార్చుకోవాలని సూచిం చారు. డా.దయానిధి, డా.ఏడుకొండలు, హెచ్‌డిఎస్ సభ్యులు డా.వెంకటేశ్వ రరెడ్డి, మానసిక వైద్యులు డా.పార్థసారథి, డా.సతీష్, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం బృందం సభ్యులు డా.పవిత్ర, షారోన్, పాల్గొన్నారు.

అన్నదాతలకు ఉపశమనం

విశాలాంధ్ర-ఈపూరు : వర్షాలు సమద్ధిగా కురవాల్సిన తరుణంలో అందుకు భిన్నంగా వేసవి తలదన్నేలా ఎండలు విరగ్గాశాయి. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా కొన్ని రోజుల నుంచి వర్షాలు దంచి కొడుతు న్నాయి. దాంతో ఉక్కిరిబిక్కిరైన అన్న దాతలకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఎంతో ఉపశమనం కలిగించాయి. ప్రస్తుత సమయంలో కురుస్తున్న వర్షాలు రైతుల్లో హర్షాతి రేకాలను వ్యక్తం చేస్తున్నాయి. కురుస్తున్న వర్షంతో పైర్లు జీవం పోసుకొనున్నాయి. కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలోని చెరువులకు జల కళ వచ్చింది. అంతే కాకుండా ఈ వర్షాలకు పొలాల్లోని బోర్లలో కూడా నీరు పెరిగే అవకాశం ఉంది. దీంతో మండలంలోని రైతులు ఆనంద వ్యక్తం చేస్తు న్నారు. ప్రకృతి కూడా సహకరి స్తుండడంతో అన్నదాతల సంతోషానికి అవ ధులు లేకుండా పోయింది. రైతులు వ్యవసాయ పనుల్లో మునిగితేలుతున్నారు. ఏదేమైనా నిన్నమొన్నటి వరకు నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో దిగాలు పడ్డ రైతులు విరివిగా వర్షాలు కురుస్తుండడంతో సంబరపడుతున్నారు.

మోహనరావుకు సినారె సాహితీ పురస్కారం



విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ఆగస్టు 10వ తారీఖున మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి కళాపీఠం వారు 2024 రంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న సాహితీ పురస్కారానికి పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన వైహెచ్‌కె మోహనరావుకు పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మోహనరావు గత రెండు దశాబ్దాల పైగా రచయితగా, కవిగా, జర్నలిస్టుగా, ఎన్నో సేవలందిం చారు. 2016లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దుర్మఖి నామ ఉగాది సాహిత్య పురస్కారం అందుకున్నారు. అలాగే బహుముఖ ప్రజ్ఞాశాలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా, మల్లెతీగ, గిడుగు రామ్మూర్తి, తేజసాహితి, రంజనికుందుర్తి, రెండు పర్యాయలు ఎక్సరే, ఇలా ఎన్నో అవార్డులు రవీంద్ర భారతిలో అందు కున్నారు. ఎంతోమంది మేధావులు ఇలాంటి అవార్డులకు తనను ఎంపిక చేస్తూ, తన బాధ్యతను, మరవకుండా ప్రోత్సహిస్తూ ఇంతటి స్థాయికి ఎదగటానికి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా నిలిపేందుకు సంబంధిత శాఖలు సమన్వయ, సహకారంతో, కమిట్మెంట్‌తో పనిచేయాలని రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్‌రైట్స్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్.శంకరన్ సమావేశ హాలులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణా, డ్రగ్స్ నియంత్రణపై ముందస్తు చర్యలుపై జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. పద్మావతి పాఠశాల విద్యాశాఖపై సమీక్షిస్తూ జిల్లాలో ఉన్న పాఠశాలలో ఎన్నిటిలో ప్రహరి క్లబ్ లు నిర్వహిస్తున్నారు, ఫెండ్లీ టీచర్లను గుర్తించి నియమించారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వివరాలను సమకూర్చి నివేదిక అందచేయాలన్నారు. పిల్లలు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా ఎ విధంగా నిరోదించాలి అనే దానిపై యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. గత సమీక్షా సమావేశంలో రూపొందించిన యాక్షన్ ప్లాన్ అమలును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బడి మానేసిన పిల్లల వివరాలు సేకరించి దానిక గల కార ణాలు తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్సో కేసులు జిల్లాలో ఎన్ని నమోదు అయ్యాయి, కేసుల అనంతరం తీసుకున్న చర్యలపై నివేదిక రూపొందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షించారు. జిల్లాలోని స్పెషల్ జువనైల్ ప్రొటెక్షన్ యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఎక్కడ కూడా చట్టాల అమలులో నిబంధనలు అతిక్రమిచాకుండా క్రమ పద్ధతిలో ఉండాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, అడిషనల్ ఎస్పీ రాఘ వేంద్ర, రెవిన్యూ డివిజినల్ అధికారి సరోజ, ఐసీడీఎస్ పీడీ ఉమారాని, స్వచ్ఛ ంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొనారు. అనంతరం సంఘీక సంక్షేమ, బీసీ సంక్షేమ, ట్రైబల్ వెల్ఫేర్, ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్సియల్, గురు కులాల వార్డెన్‌లతో సమావేశం నిర్వ హించి బాలల హక్కుల పరిరక్షణ చట్టాల అమలు పై పలు సూచనలు, సలహాలు అందచేసారు.

పారిశుద్ధ్యంతోనే రోగాల నివారణ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవడం ద్వారా మాత్రమే ప్రశాంతమైన జీవనం సాకారమవు తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదల వాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణంలోని 12,15,17, 22,31 వార్డులలో మున్సిపల్ కార్మికులతో కలిసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వీధుల్లో తిరిగి కాలువలు శుభ్రం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పారిశుధ్యాన్ని గాలికి వదిలేశారని, వారి చేతకానితనం, నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధులు లేకుండా దోచుకున్నా రన్నారు. జేబులు నింపుకోవడం పై ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యంపై కనీసం కూడా పెట్టలేద న్నారు. ఎంతో చేశానని చెప్పుకునే జగన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏం చేశారో చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ కార్మికులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆంధ్రాను కేంద్రం ఆదుకోవాలి

- లోక్ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు

విశాలాంధ్ర-నరసరావుపేట : ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రాకు కేంద్రం సాయం చేసి ఆదుకోవాలని, అభివృద్ధిని మెరుగుపరిచేందుకు సహకరించాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని ఈ పత్రాలను అందజేస్తామని చెప్పారు. మంగళవారం లోక్ సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు ప్రసంగించారు. ఏపీ ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడు తోందని కేంద్రమే గట్టెక్కించి ఆదుకోవాలని, అదనపు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఖర్చులు రూ.1.64 లక్షల కోట్లు కాగా రెవెన్యూ రూ.1.45 లక్షల కోట్లు. ఈ ఏడాదిలో రూ.19 వేల కోట్ల లోటు స్పష్టంగా ఉందని తెలిపారు. రాష్ట్ర అప్పు 2019లో రూ.3.75 లక్షల కోట్లు కాగా అది కాస్తా 2024కి రూ.9.74ల కోట్లకు పెరిగిందన్నారు. గత ఐదేళ్లలో వృద్ధిరేటు గణనీయంగా తగ్గిపోయిందని, 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయిందని వెల్లడించారు. వ్యవసాయ వృద్ధిరేటు 16 నుంచి 10 శాతానికి తగ్గిపోయి ందని అన్నారు. రాష్ట్ర ద్రవ్యోల్బణం 4.5 శాతం నుంచి 6 శాతాన్ని మించిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రం ఏపీపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, రెవెన్యూ లోటు, అప్పుల భారం నుంచి బయటపడేందుకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెలలు గడవకముందే టీడీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా విధ్వాంసాలు, హత్య రాజకీ యాలు పాల్పడటంతో రాష్ట్ర ప్రజలు భయాందోళన గురవుతున్నా రని తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా మండిపడ్డారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఇతర నేతలతో కలసి వైఎస్సార్‌సీపీ హయాంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధిని చూసి ఓర్వలేక 54వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ 8 లైన్ వద్ద గతంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తి చేసిన సందర్భంగా ఆయా రోడ్లపై అభివృద్ధికి చిహ్నంగా భావించే శిలా ఫలకాలను ఏర్పాటు చేశామని, అవి చూసి ఓర్వలేక సాక్షాత్తు ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ధ్వంసం చేశారని ఆమె ఆరోపంచారు. ఇటువంటి దాడులు పునరా వృతం కాకుండా చూసుకునేందుకు ఆయన సహకరించాల్సింది పోయి, ఎమ్మెల్యేనే దాడులు చేసేందుకు ముందుకు రావడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ మల్లవరపు రమ్య, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైసీపీ క్లస్టర్-4 అధ్యక్షులు అగ్గిపెట్టె రాజు, కో ఆప్షన్ సభ్యులు పునూరి నాగేశ్వరావు, వార్డ్ ప్రెసిడెంట్స్ మల్లవరపు దాసు, తదితరులు పాల్గొన్నారు.

యోగ ఇన్‌స్ట్రక్షన్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వ్యాయామ విద్య క్రీడా శాస్త్రాల కళాశా లలోని యోగ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ కాశీభట్ట సత్యమూర్తి రచించిన యోగ ఇన్‌స్ట్రక్షన్ అనే పుస్తకాన్ని మంగళవారం విశ్వవిద్యా లయ ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు ఆవిష్కరించారు. పుస్తక రచయిత సత్యమూర్తిని అభినందించారు. యోగ విద్యకు రోజు రోజుకు ఆదరణ పెరుగుతున్న కారణంగా యోగ ఇన్‌స్ట్రక్చర్స్ యోగలో శిక్షణ ఇవ్వడం అనే ధోరణి విస్తరిస్తుందన్నారు. యోగా ఇన్‌స్ట్రక్షన్ పుస్తకం అధ్యాపకులకు ఒక టీచింగ్ మాన్యువల్‌గా ఉపకరించ గలదని పేర్కొన్నారు. తరగతి గదిలో బోధనతోపాటు ప్రాక్టికల్స్ విషయంలో తీసుకోవలసిన పలు సాంకేతికమైన జాగ్రత్తలు ఇందులో పొందుపరచడం గమనార్హమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, వ్యాయామ కళాశాల యోగ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ, కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై ఎంఆర్‌పీఎస్ సానుకూల స్పందన

విశాలాంధ్ర, తెనాలి : యస్‌సి వర్గీకరణ చట్టబద్ధత అధికా రాన్ని ఆయా రాష్ట్రాల శాసన సభలకు బదలాయిస్తూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పును సాదరంగా ఆహ్వాని స్తున్నట్లు యంఆర్‌పియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. మంగళవారం తెనాలిలో జరిగిన యంఆర్‌పియస్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు యంఆర్‌పియస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొలివరపు కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ, యస్‌సి వర్గీకరణ చట్టబద్ధత అధికారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి ప్రతిబింబమని అన్నారు. ఈ తీర్పును రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు, యంఆర్‌పియస్ జన్మస్థలం ఈదుమూరు మాదిగపల్లి తల్లికి, 3 దశాబ్దాలుగా యంఆర్‌పియస్ ఉద్యమంలో అశువులుబాసిన అమర వీరులకు అంకితమిస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా వైయస్ఆర్ సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహనరెడ్డి మౌనం వీడాలని లేని పక్షంలో జగన్ మోహనరెడ్డిని మాదిగ ద్రోహిగా సమాజం చిత్రీకరిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కిన్నెర నాగరాజు మాదిగ, చిలువూరు నాగరాజు మాదిగ, ఏటుకూరి విజయ్‌కుమార్, శ్రీధర్, కొమ్మూరి సుధాకర్, బుజ్జమ్మ, గౌరి, కొమ్మూరి గరటయ్య, నలుకుర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం

క్యాంటీన్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ, మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ : ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం మేరకు ఈ ఆగస్టు 15వ తేదీ నుంచే వినుకొండలో అన్న క్యాంటీ న్లను తిరిగి ప్రారంభిస్తున్నామని, పేదలకు రూ.5కే కడుపు నిండా భోజనం అందిస్తామని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళ వారం స్థానిక తల్లి పిల్లల ఆస్పత్రి వద్ద అన్న క్యాంటీన్‌ను ఆయన పరిశీలించారు. భవనం తాజా పరిస్థితి, ఫర్నిచర్, ఐటీ పరికరాల ఏర్పాటు గురించీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం చేసేవారి కోసం టేబుళ్లు, తాగునీటి సౌకర్యం, పంకాలు, విద్యుత్, రంగుల పనులు తుది దశకు చేరాయన్నారు పూర్తి సౌకర్యాలతో అనుకున్న ప్రకారమే అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెదేపా గత ప్రభుత్వంలోనే చంద్రబాబు ఈ క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది పేదల ఆకలి తీర్చితే వాటిని కూడా స్వార్థ, కక్షపూరిత రాజకీయాలకు బలిపెట్టిన వ్యక్తి జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. ఆగస్టు 15న పండగ వాతావరణంలో అన్న క్యాంటీన్లను ప్రారంభించబోతున్నామన్నారు. గతంలో అక్షయపాత్ర వారు గతంలోనూ అన్న క్యాంటీన్లను బాగా నిర్వహించారని, ఆహార నాణ్యతతో పాటు పరిశుభ్రత కూడా చాలా బాగా నిర్వహించారన్నారు. ఈసారి కూడా వారినే బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమాలు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొనిజేటి నాగశ్రీను రాయల్, టీడీపీ నాయకులు షమీంఖాన్, పఠాన అయిబ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు, పీవీ సురేష్ బాబు, అజీజ్, కర్నాటి వెంకటరెడ్డి, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చుండూరు మృతవీరుల సంస్మరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చుండూరు మృతవీరుల 33వ సంస్మరణ సభ స్థానిక కాకు మానువారి తోట యానాది కాలనీలో బహుజన మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. సోషల్ వర్కర్ శిఖా రమేష్ అధ్యక్షత ఈ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ 33 సంవత్సరాల క్రితం అతి భయంకరంగా మారణకాండ జరిగితే ఆనాడు దళిత మహాసభ ఆధ్వర్య ంలో కత్తి పద్మారావు నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమంగా రూపొందుకుందన్నారు. అక్కడే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి ప్రధాన సాక్షి అయిన దాయిరి దావీదు కళ్ళకు కట్టినట్లుగా సాక్షాలు చెప్పినప్పటికి కేసును కొట్టివేయడం జరిగిందని, మరలా తిరిగి సుప్రీంకోర్టులో వ్యాజ్యం జరుగుతుందని తెలిపారు. దీనిని బట్టి భారతదేశంలో దళితులు అంటే ఎంత చులకన భావనో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కారంచేడు కేసు కూడా సుప్రీంకోర్టులో వ్యాజ్యం జరుగుతుందని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తమ ఓటు హక్కు ద్వారా రాజ్యాన్ని కైవసం చేసుకోవాలని ఆశిస్తే ఆశల్ని అడియాసులుగా పాలకవర్గాల తాబేదారులుగా మారేటు వంటి నాయకులు మార్పు చెందాలని కోరారు. ఈ సభలో వేటగిరి శ్రీనివాసరావు, పలుకూరి ప్రసాదరావు, రాయపూడి మాణిక్యరావు, కొల్లా వెంకటేశ్వరరావు, గుంటూరు విజయ కుమారి, సావిత్రి, ఇండ్ల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లే శ్వర స్వామి వారిదేవస్థానం(శివాలయం)లో శ్రావణ మాసం తొలి మంగళవారంను పురస్కరించుకుని మంగళవారం ఉద యం 9:30 నుంచి 12:30 గంటల వరకు ఉచిత త్రిశక్తి దేవి, మంగళ గౌరీ సహిత జ్ఞాన సరస్వతి కనకమహాలక్ష్మి దేవిఅమ్మవార్లకు ధార్మిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అర్చక పర్యవేక్షక పురోహితులు తెలిదేవరపల్లి శ్యామసుందర శాస్త్రి తెలిపారు. ప్రతి ఏటా తమ స్వంత నిధులతో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం 28వ వార్షికోత్సవం సందర్భంగా శివాలయం ప్రధాన అర్చకులు మహేష్ కుమార్ శర్మ బ్రహ్మత్వంలో శాస్త్రీయ పద్ధతిలో జరిపిన లక్ష కుంకుమార్చనలో సుమారు 1640 మంది మహిళలు పాల్గొన్నట్లు తెలిపారు. పూజలో పాల్గొన్న మహిళలకు లక్ష్మీ కుబేర ప్రతిమ డాలర్, రూపు, రక్షా తాళ్ళను ఉచితంగా అందజేశామని తెలిపారు.

సీపీఎస్ సబ్‌స్క్రిప్షన్ జమ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి నెలా జీతం నుండి రికవరి చేసిన సీపీఎస్ మొత్తం ప్రాన్ అకౌంట్‌లో జమ చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరణ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని ఏపీ సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షులు గోపీకృష్ణ కోరారు. గుంటూరు మెడికల్ కళాశాలలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో ఏపీ సీపీఎస్‌ఈఏ జిల్లా కార్యవర్గం మంగళవారం జరిగింది. అనంతరం ఏపీ సీపీఎస్‌ఈఏ ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ పార్షియల్ విత్ డ్రాల్ చేసుకోనే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయాల న్నారు. ఎన్నిక అధికారి షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా కోశాధికారిగా పవన్ కుమార్, గౌరవ సలహాదారుగా డాక్టర్ సుబ్బారావు, గౌరవ అధ్యక్షులుగా చావా శ్రీనివాస్, సంయుక్త అధ్యక్షులుగా నాగమణి, అదనపు ప్రధాన కార్యదర్శిగా సురేష్, జిల్లా ఉపాధ్య క్షులుగా శ్రీనివాసరావు, వివేక్, సాయిరాం, కృష్ణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పోలిరెడ్డి, సిద్ధూ, మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శులుగా బాల వినీత్, వెంకట్, కోటా సాహెబ్, రఘురామిరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా మాధవి, ప్రధాన కార్యదర్శిగా నాగమల్లేశ్వరి, అధికార ప్రతినిధిగా రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అమ్మవారికి సారె సమర్పణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక గోరంట్ల అన్నపూర్ణ నగర్ పద్మావతి ఆండాల్ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందుశ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్రె నాగరాజ కుమారి, ఓలేటి షర్మిల మిత్ర బృందం ఆధ్వర్యంలో వరుసగా ఆరవ ఏడాది పద్మావతి, ఆండాల్ అమ్మవారికి శ్రావణమాసం సారె, వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు అలాగే ఆంజనేయస్వామి, అయ్యప్ప స్వాములకు వస్త్రాలు సమర్పించారు. నాగరాజకుమారి, షర్మిల మాట్లాడుతూ మహిళలు సౌభాగ్యంగా ఉండాలని, వారి వివాహిక జీవితం సుఖసంతోషాలతో ఉండేందుకు అలాగే లోక కళ్యాణార్థం శ్రావణ మాసంలో ముఖ్యంగా శ్రావణ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

తల్లిపాలతో శిశువుకు రోగనిరోధక శక్తి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: శిశువు జన్మించిన గంటలోపే ముర్రు పాలు పట్టడం వల్ల దేశంలో ఏడాదికి రెండున్నర లక్షలమంది చిన్నా రుల ప్రాణాలు కాపాడవచ్చని వైద్యులు తేల్చి చెప్తున్నారని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. మంగళవారం పట్టణంలోని లహరి ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవా లను నిర్వహించారు. ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ శిశువు సంపూర్ణ మానసిక వికాసానికి గాను రెండేండ్ల వయసు వచ్చే వరకు తల్లిపాలు తాగించాలన్నారు. ఆసుపత్రి వైద్యులు తేళ్ల సత్యంబాబు, హర్షతలకు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాష్టి ప్రమీల ఆర్థిక సహాయం, స్పెషల్ బెడ్‌ను అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ టి రమాదేవి, పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దేశ పౌరులందరూ ప్రభుత్వ యంత్రాంగాలకు సంబంధిం చిన సమాచారాన్ని పొందే హక్కును ఈ చట్టం కల్పిస్తోం దని, రైతులు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి టి శ్రీలత చెప్పారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో రైతులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసా యాధికారి మాట్లాడుతూ సమాచార హక్కుకు సంబంధించిన నియమ నిబంధనలు, విధి విధానాలను ఈ చట్టం నిర్దేశిస్తుందని, దేశ పౌరులు కోరిన సమాచారాన్ని 30 రోజులలోపు ఇవ్వాలని చట్టంలో పొందుపరి చారని వెల్లడించారు. అనంతరం ఈ-పంట యొక్క ఆవశ్యకతను, ప్రత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జీపీ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

కబ్జా కుంభకోణాలపై నిగ్గు తేల్చాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వైసీపీ పాలనలో కొనసాగిన భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వం బాధ్యులైన వారి నుంచి భూములు స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు అందించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లా డుతూ 'గత వైసీపీ పాలనలో మండలానికో భూకుంభకోణం జరిగింది. వైసీపీ నేతలు, అధికారులు కుమ్మక్కై ఆన్‌లైన్లో పేర్లు మార్చేయడం, రికార్డు లను తారుమారు చేయడం వంటి అక్రమాలు చేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకుల కబ్జా కుంభకోణాల నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు.

ఓడీఎఫ్ సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ గ్రేడ్ 1 నుంచి 5 కార్యద ర్శులు, ఇంజనీరింగ్ అసి స్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈవోపీ ఆర్డీ, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ జి.ఎల్ఎన్ గుప్తా మాట్లాడుతూ ఓడీఎఫ్ ప్లస్, పీఆర్ ఒన్ యాప్ సర్వేను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మొదలు పెట్టి పీఆర్-ఒన్ యాప్‌లో సమస్యను గుర్తించి, త్వరగా సమస్యను పరిష్కరించే విధంగాచూడాలని తెలిపారు. గ్రామాల్లో డ్రైనేజి కాలువలను శుభ్రం చేయిస్తూ ఎప్పటికప్పుడు శానిటే షన్ చేయించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది సహకార ంతో ఫాగింగ్ చేయించాలని కార్యదర్శులకు సూచించారు. సర్వే జిల్లా లోనే దుర్గి చివరి భాగానా ఉండటంతో సచివాలయ సిబ్బంది పై ఎంపీ డీఓ ఆగ్రహారం వ్యక్తం చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ మాట్లా డుతూ సర్వే గురించి సచివాలయ సిబ్బంది అడిగిన పలు సందే హాలకు ఆయన సమాధానమిస్తూ పీఆర్ ఒన్‌యాప్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యాలయ పర్యవేక్షకులు పుల్లాభట్ల శివ ప్రసాద్, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ బొనిగె బెంజిమెన్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా రమేష్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-నూజెండ్ల: నూజెండ్ల మండల తహసీల్దార్‌గా రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరిం చారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం తిరిగి జిల్లాకు వచ్చిన ఆయనను నూజెండ్లకు బదిలీ చేశారు. గతంలో రమేష్ కుమార్ దుర్గి మండలంలో విధులు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ రమేష్ కుమార్ కి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

శోభన్‌బాబుకు ఉద్యోగ సంఘాల సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణం నూతన సర్కిల్ ఇన్స్పె క్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కే శోభన్ బాబును ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచమిచ్చి ఇచ్చి శాలువాతో సన్మానించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పాటించి పట్టణంలో శాంతి సామరస్యములు నెలకొల్పే విధంగా ప్రయత్నిసామన్నారు. ఆయనను సన్మానించిన వారిలో అభి కలాం ఫౌండేషన్ అధ్యక్షురాలు చందోలు నాగవాణి, ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, రాష్ట్ర కార్యదర్శి కాకని అప్పారావు, కంటి డాక్టర్ సైలాబ్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ పత్రా రాజు, ఫార్మసిస్ట్ విజయ్‌కుమార్ ఉన్నారు.

పశుగణనపై శిక్షణ



విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి కంచర్ల కాంతారావు ఆధ్వర్యంలో అఖిల భారత పశు గణన శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం జెడి కార్యాలయంలో జిల్లాలోని పశుసంవర్ధక శాఖ సూపర్ వైజర్లకు ఇన్నిమురేటర్లకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు నరస రావుపేట చిలకలూరి పేట ఎడ్లపాడు పశు వైద్యశాలల అధికారులకు జిల్లా నోడల్ ఆఫీసర్ డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు పశు గణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడి కంచర్ల కాంతారావు చెప్పారు. జిల్లాలోని అధికారులు అందరూ తప్పనిసరిగా హాజర వ్వాలన్నారు.

గ్రంథాలయానికి గ్రహణం

విశాలాంధ్ర-పెదకూరపాడు: జిల్లా గ్రాంథాలయ సంస్థకు చెందిన స్థానిక శాఖా గ్రంథాలయానికి గ్రహణం పట్టిందని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు శాఖా గ్రంథాలయానికి పూర్తి కాలం అధికారి లేరు. సహాయకులూ లేరు. ఇన్‌చార్జి గ్రంథాలయ అధి కారి వారానికి ఒక్కరోజు మాత్రమే వస్తున్నారు. ఒక వృద్ధురాలు రోజూ ఉదయం ఒక్క పూట మాత్రమే దినపత్రికల విభాగాన్ని తెరుస్తున్నారు. పెదకూరపాడు దాదాపు 15వేలకు పైన జనాభా ఉన్న మేజర్ పంచాయితీ, 5 ఉన్నత పాఠశాలలు, 2 జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల ఉన్న అతిపెద్ద గ్రామం. నియోజకవర్గ కేంద్రం. ఈ గ్రామంలో శాఖా గ్రంథాలయం స్థితి అతిదయనీయంగా మారడం శోచనీయం అని విద్యార్థులు, యువకులు, పుస్తక ప్రియులు విచారం వ్యక్తం చేస్తున్నారు.